Reg. No. 1118.
విడిప్రతి ఒకఅణా.
ఆంధ్రపత్రిక
316467
Founder : K. NAGESWARA ROW
VOL 32· THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 18-5-1945 No, 39

అగ్రరాజ్యాల స్వప్రయోజనకాంక్షే యుద్ధాలకు కారణం

ఎమెరీవద్దకు బ్రిటిష్ కార్మికపక్ష రాయబారం

భారతదేశంవిషయమై చర్చ

లండన్, మే 16: ఇండియా కార్యదర్శి ఎమెరీవద్దకు ఇవ్వాళరాత్రి బ్రిటిషు కార్మికపక్షం కార్యవర్గసభ్యులు కొందరు రాయబారం వెళ్లారు. కిందటి డిసెంబరు మాసంలో జరిగిన తమపార్టీ వార్షిక సమావేశంలో భారతదేశం విషయమై తాము ఆమోదించిన తీర్మానాలను వారు ఎమెరీకి అందచేశారు.

భారత రాజకీయ స్థితినిగురించి చర్చ జరిగింది.

ఈ రాయబారవర్గానికి శ్రీ హెరల్డ్ లాస్కీ నాయకత్వం వహించారు. కామన్సులో కార్మికపక్షసభ్యుల నాయకుడు ఆర్థర్ గ్రీన్ వుడ్, పార్టీ కార్యదర్శి మోర్గన్ ఫిలిప్సుకూడా రాయబారవర్గంలో ఉన్నారు.

ఇతరత్రా భారతరాజకీయాలనుగురించి చర్చలు ఇంకా జరుగుతూనే ఉన్నందువల్ల ఎమెరీతో జరిగిన చర్చకూడా చాలా సవ్యంగా సాగింది.

భారత భవిష్యత్తు

ఫిరోజ్ ఖాన్ నూన్ అభిప్రాయం

చర్చిల్ వేవెల్ను జారవిడువడు

మద్రాసునుండి ఆంధ్రుల ఆంగ్లదినపత్రిక

భారతపరిశ్రమలకు అమెరికాలో అప్పులు

సంప్రదింపులు సఫలములు కాలేదు

హిందూ రాజకీయస్థితి నిశ్చయము కావలెను

వాషింగ్టన్, మే 16: ఇండియాకు అమెరికా సంయుక్తరాష్ట్రాలవారు అప్పు పెట్టతారేమోనని ఇండియన్ గవర్నమెంటువారు లోపాయికారిగా (అనధికారముగా) విచారించినట్లు తెలుస్తూ ఉంది. అమెరికా పెట్టుబడిదారులు గానీ ప్రభుత్వముగానీ అవసరముగా అప్పులుయిచ్చే అవకాశము లేనట్లున్నా తెలుస్తూ ఉంది.

భారతపారిశ్రామిక రాయబారులు

ప్రభుత్వము నామినేటు చేసినవారు

సేఠ్ శాంతిప్రసాద్ అభిప్రాయము

జబ్బల్ పూరు, మే 16 : ...

మూడు కారణాలు

హాలెండు మంత్రివర్గం రాజీనామా

బ్రిటిష్ ప్రధానికి డివెలరా జవాబు

ఐర్లెండ్ విభజనపద్ధతిని సమర్థించుకోడానికి సాకు

డబ్లిన్, మే 17 : బ్రిటిష్ ప్రధాని చర్చిల్ విసుర్లకు తగ్గ సమాధానాన్నే ఐర్లెండ్ ప్రధాని డివెలరా ఇచ్చినాడని రాయిటర్ విలేఖరి రాబర్ట్ మర్ఫీ వ్రాస్తున్నాడు. బ్రిటిష్ రాజ్యాంగ వేత్తలతో వాగ్యుద్ధం ఇది వరలో డివెలరా చాలాసార్లు సాగించినాడు. చర్చిల్ ప్రధానికీ సందర్భములో ఇచ్చిన సమాధానమూ ఘాటుగానే వుంది. పాతిక సంవత్సరాల క్రితం అయితే తాను ఇచ్చి వుండే సమాధానం మరో రకంగా ఉండి ఉండేదనీ, అగ్నిజ్వాలలపై ఆవ్యంపోయ తన సంకల్పం కాదనీ డివెలరా అంటంలోనే ఈ సమాధానాన్ని ఎంతో ఆలోచించి పకడ్బందీగా తయారు చేసినట్లు కనుపిస్తుంది.

వివరాలు

పెద్దరాజ్యాల స్మృతి

2 వ పేజీ చూడుడు

'నా భార్యాపిల్లలకు బట్టలు లేవు'

యూనియన్ జాక్ అపహరించిన గొల్లనికథ

న్యూఢిల్లీ, మే 17: విజయోత్సవములు ...

ఈకథ నిజముగానే కనబడెను. అప్పుడు ... ఒకరు ... బట్టలు యిచ్చి పంపెను.

(అ. ప్రె)

జర్మనీని జర్మనులే పరిపాలించుకోవాలనిమాకోరిక

కామన్సుసభలో బ్రిటిషప్రధాని చర్చిల్ప్రకటన

ఆక్రమణ సమస్యలగురించి మిత్రసేనానులతో దీర్ఘచర్చలు

లండన్, మే 16 : జర్మనీ ఆక్రమణ పూర్తి అయినది. కాని ఇంతవరకూ ఒక పద్ధతిమీద పరిపాలన జరగడంలేదు. ఏ విధంగా పరిపాలన సాగించాలి అనే విషయంలో మిత్ర అధికారులు ఇంతవరకూ ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చినట్లు కనుపించదు.

సేనానులతో సంప్రతింపులు

జర్మనులే పాలించుకోవాలి

(4 వ పేజీ చూడుడు)

జపాను కొత్తయుక్తి

తంతిద్వారా బాంబు ప్రయోగం

సిడ్నీ, మే 14 : శత్రుసేనలు ...

డొడెకనీస్దీవులెవరివి?

పార్లమెంటులో ప్రశ్నోత్తరములు

లండన్, మే 16: డొడెకనీసు దీవులికముందు ఎవరికి చెందిన వైయుండవలెను అనే విషయమై నేడు కామన్సుసభలో స్ట్రాస్ గారు ప్రశ్నించారు. అందుకు ప్రత్యుత్తరంగా హాల్ యిలా అన్నాడు:

డొడెకనీసు దీవుల ఆక్రమణ విషయములో గ్రీసు ప్రభుత్వంయొక్క ఆతురత మాకు తెలుసు. కాని, సంధిపత్రములు వ్రాసికొనబడక పూర్వం యీ దీవుల వ్యవహారం పరిష్కరించి అవి ఎవరికి చెందవలెనో నిర్ధారణచేయ వీలులేదు.

స్ట్రాస్ గారు: గ్రీసు ఆర్చిబిషపుగారు ఇటీవల డొడెకనీస్ దీవులకువెళ్లి అచట గ్రీసుదేశపు జెండాను ప్రతిష్ఠించవచ్చిరట. ఆ విషయమై మీరేమి సమాధానమిస్తారు?

హాల్ గారు: ...

నల్లసముద్రపు రేవు రష్యాకు కావాలి

లండన్, మే 14: ...

సింహళ రాజ్యాంగ సంస్కరణము

స్టేట్ కౌన్సిల్ నాయకుని లండన్ ప్రయాణము

(అ. ప్రె)

సిరియాలోని మిత్రసేనలు

యుద్ధావసరం తీరింది కనుక ఉపసంహరించుకోమని విజ్ఞప్తి

మిత్రప్రభుత్వాలతో సిరియా ప్రభుత్వాలోచనలు

లండన్, మే 18 : ...

దేశద్రోహులను శిక్షించడానికి శాసనం

4 వ పేజీ చూడుడు

యుద్ధనేరస్థుల విచారణ

వెంటనే ప్రారంభించుటకు అమెరికాసన్నాహం

లండన్, మే 17: ...

3 వ పేజీ చూడుడు.

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ సప్తమి 1945 సం॥ మే 18 శుక్రవారం
తి॥ సా 7-4 ఆశ్లే రా10-41 వర్జ్యం ప 10-58 ము12-38 క.
శు॥ అష్టమి మే 19 శనివారం
తి॥ సా 7-49 మఖ రా 12-9 వర్జ్యం ప 11-28 ము 1-5 క.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ వైశాఖ శు॥ సప్తమి
శుక్రవారము

డీవెలరా జవాబు

జయోత్సాహంలో మైమరు వక, హృదయ పరిశీలనకు గడంగి, ఔదార్యాన్ని కనుపరచడం విజయుల కర్తవ్యమని ఒక చిన్న ధర్మప్రబోధం చేస్తూనే చర్చిల్ ప్రధాని అదే ప్రసంగంలో స్వోత్కర్షకంగా డీవెలరాను దుయ్యబట్టినాడు. బ్రిటను చావు బ్రతుకులలోవుండి, ఐరిషు నౌకా, విమానాశ్రయాలను తనవశం చేయవలసినదిగా కోరినప్పుడు, డీవెలరా ప్రభుత్వం బ్రిటను కోరికను మన్నించలేదనీ, ఉత్తర ఐర్లెండు యొక్క మైత్రినల్ల కాకపోయినట్లయితే, డీవెలరాతో చేయి చేసుకోవలసి వచ్చేదనీన్నీ, ఐర్లెండుతో కయ్యానికి దిగడం కడు సులభమైనప్పటికీ అసదృశమైన నిగ్రహంతో బ్రిటను ఆ పనికి సిద్ధపడలేదనీన్నీ చర్చిలు హెచ్చరించినాడు. ఔదార్యాన్ని గురించి అంతగా ధర్మోపన్యాసం చేసిన బ్రిటిషు ప్రధాని, యుద్ధం జరిగేటంతటి వరకు నిగ్రహాన్ని కనబరచిన బ్రిటిషు ప్రధాని, యుద్ధానంతరం కూడా ఆ నిగ్రహంతోనే మాట్లాడి వుండవలసింది. కాని హిట్లరు మృతిపై డీవెలరా సంతాపం ప్రకటించడంచేత చర్చిల్ ప్రధానికి పట్టరాని ఆగ్రహం వచ్చివుండవచ్చు. హిట్లరు తమకు పరమ శత్రువు. అట్టివాడు అంతరించినప్పుడు అందరితో బాటు హర్షించటానికిబదులు అనుతాపం వెల్లడించడమా? ఇందుకు ఆగ్రహం రావటం అసహజం కాదు. కాని, చర్చిలు అంతటి వాడు ఆగ్రహానికి వశుడై, నిగ్రహం త్యజించి మాటాడవలసింది కాదు.

హిట్లరు మరణించినందుకు జర్మను ప్రభుత్వానికి తన సంతాపాన్ని అందజేయడంలో డీవెలరా లౌక్యంగా ప్రవర్తించి వుండకపోవచ్చు. కాని, యుద్ధాద్యంగములు ఉభయపక్షములకూ తటస్థంగా వున్న హేతువుచేత తనచర్య సంప్రదాయసిద్ధమే నని డీవెలరా సమర్థించుకొనటానికి వీలున్నది. తలవని తలంపుగా చర్చిలు డీవెలరా నిష్పంప రంగంలోనికి లాగటానికి ఇది కారణమై యుండవచ్చు. కారణమేదైనప్పటికీ, ఆపత్సమయంలో ఐర్లెండు నౌకా, విమానాశ్రయాలను బ్రిటనుకు నప్పగించలేదనే డీవెలరామీద చర్చిలు చేసిన ముఖ్య ఆరోపణ. అవసరమైతే బ్రిటను ఐర్లెండుపైన దౌర్జన్యం చేసి వుండదగినదేనని కూడా బ్రిటిషు ప్రధాని సూచిస్తున్నాడు. ఇందుకు డీవెలరా చక్కని సమాధానం ఇచ్చినాడు. 'బ్రిటనుయొక్క అవసరాన్ని బట్టి నూతన తటస్థ్యాన్ని భంగపరచటం సమంజసమవు

తుందా? బ్రిటనుకు అవసరమైన సాధనమాత్రాన పని చేసినా అది న్యాయమూ, ధర్మమూ, నైతికమూ కావలసిందేనా? బ్రిటను అవసరం తప్పితే ఇతరుల హక్కులేవీ లెక్కకు రావా? చర్చిలు మ్యాపైన చెయి చేసుకోవలసిన అవసరం ఇంగ్లండుకు కలగకపోవటం నిజంగా అదృష్టమనే భావించాలి', ఈ మాటలలో డీవెలరా చర్చిల్ కంటె ఎక్కువ నిగ్రహాన్నీ, నైతిక్యాన్నీ ప్రదర్శించాడని చెప్పవచ్చు.

ఈ యుద్ధంలో తటస్థంగా వుండిపోయిన దేశం ఐర్లెండు ఒక్కటే కాదు. ఐరోపాఖండంలో అనేక దేశాలు ఐర్లెండు వైఖరిని అవలంబించినవి. ఎటువంటి క్లిష్ట సమయాల్లో కూడా చలించక, ఐర్లెండు బహు జాగ్రతగా తన తాటస్థ్యాన్ని కాపాడుకోగలిగింది. అందువల్ల తన కేర్పడగల మంచి చెడ్డలకు ఆదినుంచీ సిద్ధపడింది. బహుశా ఐర్లెండు పొరుగున ఇంగ్లండు వున్న స్థితిలో జర్మనీ వుండినట్లయితే, ఇంగ్లండువలె జర్మనీ ఐర్లెండు తాటస్థ్యాన్ని మన్నించేదా అన్నది సందేహవిషయం. జర్మనీవలెనే బ్రిటను అధర్మంగా ప్రవర్తించేట్టయితే బ్రిటను, జర్మనీలకు భేదమేమి వుంటుందని? అందుచేత ఐర్లెండు తటస్థదేశంగా తన ధర్మాన్ని వైరాలగ సంతవరకు బ్రిటను తప్పుపట్టటానికి వీలుండదు. అంతే గాక, చర్చిల్ మంత్రి ప్రవచించిన సిద్ధాంతమే జగత్తును పాలించేట్లయితే, పెద్ద రాజ్యాల పొరుగున చిన్న రాజ్యాలు స్వాతంత్ర్యాన్ని అనుభవించడం కల్ల.

తమ పొరుగుననున్న ఐర్లెండు యొక్క సహాయ సానుభూతులను బ్రిటిషువా రెందుకు పొందలేక పోయినారో చర్చిలు చెప్పినట్లు 'హృదయపరిశీలన' చేసుకోటం వల్ల లాభముండవచ్చు. ఐర్లెండు యొక్క ప్రత్యేక జాతీయతనూ, ఐర్లెండు స్వాతంత్ర్యాన్నీ అంగీకరించిన బ్రిటిషు ప్రభుత్వం ఐర్లెండుదేశం యొక్క అవిభాజ్యస్థితిని కూడా అంగీకరించడం న్యాయమూ, వివేకమున్నూ. డీవెలరా ప్రభుత్వానికి ప్రతికూలంగా బ్రిటను ఉత్తర ఐర్లెండును ప్రోత్సహించేంతవరకు ఇంగ్లండు ఐర్లెండుల మధ్య సఖ్యత కుదరటం దుర్లభము. అందుచేత ఐరిషు ఏకజాతీయతను, డీవెలరా నాయకత్వాన్నీ అంగీకరించడం బ్రిటనుకు పాడి. కాని, విజయసంరంభంలో చర్చిలు ఈ నైతిక సూత్రాలను పాటిస్తాడా?

అసఫాలీ విడుదల
ఢిల్లీ ప్రభుత్వము ఆలోచించుచున్నది

న్యూఢిల్లీ, మే 16: ఆరోగ్యము సరిగా నుండనందువలనను, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు అసఫాలీగారిని విడుదల చేయు విషయము ఢిల్లీ ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని తెలియుచున్నది. సురవారమునుండి వారి అసఫాలీగారికి జబ్బుగా నున్న దనిన్నీ ఆయన బరువు చాల తగ్గినదనిన్నీ చెప్పుచున్నారు.

ఆరోగ్యకారణములవల్ల ఢిల్లీలో భారతీయ విధాన సభా సభ్యులను కొంతవిధాన చోటకు పంపిన్నా యని గాంధీ విషయమై ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నట్లుగా చెప్పుచున్నారు. పున్నాయిగారు 1942 సం॥ ఆగస్టు నుంచి నిర్బంధంలో వున్నారు. (అ. ప్రె.)

నెహ్రూ నరేంద్ర దేవుల జైలుమార్పు

అలహాబాదు, మే 16: జైలులో ఎండ విపరీతంగా వుండుటచేత, ఇప్పుడు ఆల్మోరా జిల్లా జైలులో నిర్బంధించబడివున్న పండిత జవహర్లాలు నెహ్రూ, ఆచార్య నరేంద్ర దేవుగారలను డెహ్రాడూను జైలుకు బదిలీ చేయవచ్చునని వార్తలు వచ్చినవి. (అ. ప్రె.)

ఈ ఏడాదితో యుద్ధాంతం
లండన్‌లో ఆశలు

లండన్, మే 16: జపానుతో యుద్ధం ఈ ఏడాది చివరకు పూర్తి అవుతుందనే అభిప్రాయం బలంగా వ్యాపిస్తోంది. జర్మనీ ఓటమిలో బ్రిటను తన అంగబలాన్ని జపానుపైకి మరలించి, గట్టిగా ఓడించటానికి సన్నాహాలు చేసుకున్నది.

విజయసేనాను లెవరో రావాలి

ఐరోపాయుద్ధ విజయ పారథ్యు లైన సేనాపతులు మాంట్గుమరీ గాని, అలెగ్జాండరుగాని జపానుపై యుద్ధసారథ్యం వహించటానికి రావాలి. ఒకరు యుద్ధరంగానికి వస్తే మరొకరు జర్మనీ మిలిటరీ కమిషనులో బ్రిటను ప్రతినిధిగా ఉండవచ్చు. ఈ లోపున జోన్స్ మురాను ఒక ప్రభుత్వంగా మిత్రరాజ్యాలవారు పరిగణించటం లేదట. ఇక్కడలానే కొంక్ స్క్వాడిన్, వాన్ క్రాసిక్ ప్రాక్ కాప్టులు సాగరం గా చెప్తారు.

రష్యాపై ఆధారపడి ఉన్నది

'లెఫ్టినెంట్ జనరల్ సర్ డి ప్రాక్ రిగ్ నేట ఈవినింగ్ న్యూస్ లో మిత్రరాజ్యాల నిల్లా హెచ్చరిస్తున్నాడు: — బర్మా సంగంథం పరిపాలనా సామర్థ్యం వ్యూహచాతుర్య సమన్వితమైంది. ఈ సంగంలో నిమగ్నమై యున్న ఆంగ్ల, భారత, ఆఫ్రికన్ బలాలను సేనలకు జోహారు చెయ్యకపోవటం కృతఘ్నత.

అయితే మన లక్ష్యం టోక్యో. ఆ విధముగా యుద్ధంలో బర్మా ఒక సంఘటన ఎంతో దూరం పోవున్న మాట మరువరాదు. మాంట్ల మరి ఉత్తర ఆఫ్రికా సంఘటంతో గుల్చడమైనది. మాత్రమే ఇది.

తొందర పడరాదు

జపాను త్వరలో చిక్కిపోతుందని కొందరంటున్నారు. వారి ఊహాసత్యమే కావచ్చు. కాని అదే మన కాధారం కాదు. ఇప్పటి దూరప్రాచ్య స్థితి 1943 సంవత్సరం యుద్ధంతో సరిపోల్చ వలసి యున్నది. రష్యా సోవియట్ యారపుల్లో ఎల్లా పని చేసిందో దూరప్రాచ్యంలో కూడా అల్లాగే పని చెయ్యగలరు. దాని పైనే ఇక్కడి స్థితి ఆధారపడి ఉంది. అంతకు మించి ఆశలు పెంచటం అవివేకం."

టోక్యో రేడియో వ్యాఖ్యాత ఆగ్రహం

టోక్యో రేడియో ఇటాలియన్ వ్యాఖ్యాత జర్మను శరణాగతిపై ఇల్లా చెప్పినాడు: బృహత్ ఏషియా నిర్మాణ సహాయంలో జర్మను విపాదగీతితో సమానమైన సంభవించకుండు గాక. గాలిమారటంలో నీ జర్మనీ ఆశ్రిత రాజ్యాలన్నీ ఒకటొకటే జారిపోయినవి. మనకో ఇటు ఈ ఆసియా రాజ్యాలలో సంబంధం మరింత సన్నిహితమైంది. మంచుకో గున్నను మరి ఆసియా మిత్ర రాజ్యాలు ఆంగ్లో అమెరికన్లు సర్వనాశనమయ్యేదాకా ఆస్త్రసన్యాసం చేసేది లేదని ప్రతిజ్ఞ బూనినవి."

'సంధిమాట రాలేదు'

చుంకింగ్, మే 16: చైనా ప్రధాన మంత్రి వాంగ్ ఇల్లా చెప్పెను:- తేరగించేలోగాని, చైనాలోగాని పోరాడలేని దుస్థితి పట్టేదేగాని జపాను ప్రభుత్వంగాని జపానుపురుని నోటగాని 'శరణు' అన్నమాటరాదు. అంతవరకు వాళ్లు సంధిమాట చెప్తారనటంగాని తెచ్చారనటంగాని కల్ల. సర్వనాశనమైనదాకా జర్మనీ శరణు అనలేదు. జపాను మటుకు చేరువాని తొక్కుకుంటాక్కిగర సెప్టెంబరులో కొయ్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి శాంతి గల జపాను అధికారులనుంచి సంధి ప్రస్తావన రానేలేదు.

జపాను ఓటములలో మకుటాయమానం

న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్ ఇల్లా వ్రాస్తోంది:-

ఆక్రమిత రాజ్యాల ప్రజలు అవమానాలు బాధలు చేకొనలేక పోవటం జపాను నీటుసులకు మకుటాయమైన నీటమి. సమగ్రమైన అపజయమూ స్వరాజ్యం కోసం ఆత్రుతలేకా జర్మన్లను ఆక్రమించగా ఉపయోగించుకోలేకపోవటంకన్న మరి దేనం ఉంటుందా? చాలామంది మొదట జపాను వారికి సహాయపడ్డారు. అయితే వారితో కలిసిన అనుభవంతో మళ్లీ మిత్రరాజ్యాలు వచ్చేసరికి మిత్రపక్షం చేరి పోయారు.

బ్రిటిషు వారికి ఇక్కడ ని రాజకీయ అవకాశం వున్నది. పంచరాజ్య కూటమి పుంజుకొని జర్మన్లను సాధ్యమైనంతవరకు దాటింది ఇక గ్రాహ్యలంగా వారి సుహృద్భావాన్ని చూరగొనవచ్చు."

కామన్సులో మలయా ప్రశ్న

కామన్సుసభలో గ్రీఫ్ జోన్సుగారికి సమాధానంగా మలయ కార్యదర్శి స్టాన్లీగారిట్లా చెప్పారు: మలయా పునర్నిర్మాణానికి ప్లానులు ప్రారంభాలు జరుగుతున్నవి. ఆ దేశ ప్రజల సంప్రదింపులు మలయాతో చర్చలు జరుగుతున్నవి. రాజ

తపాలా పరిశోధన బ్రిటన్‌లో రద్దు
బ్రెండన్‌బ్రాకన్ ప్రకటన

లండను, మే 15: బ్రిటిషు ప్రచార సమాచారమంత్రి బ్రెండన్‌బ్రాకన్ నేడు కామన్సుసభలో యిలా చెప్పారు.

ఉత్తర అయిర్లాండునుండి ఇంగ్లండుకు వచ్చే తపాలా ఉత్తరములను తనిఖీచేయడం నిలిపి వేయబడినది. ఇంగ్లండునుండి ఉత్తర అయిర్లాండుకుపోయే తపాలా పరిశోధన 30 దినములలో రద్దు అగును. ఉంచి పెట్టినటువంటి వార్తల పరిశీలనకూడా అంతరించును.

ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి ఇంగ్లాండుకు వచ్చే ఉత్తరాలను కూడా తనిఖీచేయడం 30 రోజులలో నిలిపివేయబడును.

బ్రిటిష్ ఆధినివేశ రాజ్యాలతో ఇంగ్లండుకున్న తపాలా విషయములో మార్పు లేదని యీ చెప్పు.

అయిర్లండుకు, ఇతర సంస్థాంతర కాలకు వస్తూపోతూ ఉండే తపాలాలకు నాత్రము శోధనలు జరుగుతూనే ఉంటాయి

ఆస్ట్రియాలోను, జర్మనీలోను ఘర్షణలు కట్టుదిట్టంగా ఏర్పాటు అయితేనే గాని ఆదేశాలలోని యుద్ధాపరాధులు పారిపోకుండా బందోబస్తు చేయుటకు వీలు లేదు. శత్రువులు లూటిచేసియుండిన సొత్తుల ఆచూకీ తీయ వీలులేదు. కనుక జర్మనీ, ఆస్ట్రియా దేశాలలో తపాలాశోధనలు బందోబస్తు చేయబడిన నిమ్మట సంస్థాంతర దేశాల తపాలాకు ఇంగ్లాండులో పరిశోధన రద్దు చేయబడును. జపానుతో యుద్ధం పూర్తి అయ్యేవరకు సంస్థాంతర రాజ్యాల నిఘా లాతెనిలో ఉంటూనే ఉంటుంది.

జిన్నా-ఎమెరీ లేఖలు కల్పితము
'మాతృభూమి' సంపాదకుని క్షమాపణ

బొంబాయి, మే 16: మాతృభూమి సంపాదకులను శ్రీ చిమన్‌లాల్ వాడీలాల్ షాగారు నేటిరాత్రి ఒక ప్రకటన గావించుచు, ఇండియామంత్రి ఎమెరీగారికిని, ముస్లిములీగు అధ్యక్షులగు జిన్నాగారికిని మధ్య నడిచినట్లు చెప్పబడు లేఖలను ప్రచురించినందులకు ఉభయులను క్షమాపణ వేడుచున్నారు. సదరు లేఖలు కల్పితములనుట కెట్టి సందేహమూ లేనట్లు కనబడుచున్నదని వారనుచున్నారు.

ప్రకటనలో ఈ క్రింది విశేషములు కలవు. 'మాతృభూమి'లో ఇండియా మంత్రికిని, జిన్నాగారికిని మధ్య నడిచినట్లు ప్రచురింపబడిన లేఖల విషయమై ఇండియా మంత్రిగారి ప్రకటనను మేము చదివితిమి. ఈ లేఖలు కల్పితములని ఇండియా మంత్రి అనిరి. సదరు లేఖలు కల్పితములనుటకెట్టి సందేహము లేనట్లు కనబడుచున్నది. వానిని ప్రచురించినందులకు మేము మనఃపూర్వకముగా దుఃఖించుచున్నాము. జరిగిన దానికిగాను ఇండియా మంత్రికి, జిన్నాగారికి ఉభయులకు క్షమాపణ తెల్పుకొనవలసినదిగా భావించుచున్నాము. ఐనప్పటికీ, ఈ ఉత్తర ప్రత్యుత్తరములు మా చేతులలో పడినప్పుడు, అవి యథార్థమైనవికావని సందేహించుటకెట్టి కారణములేకపోయెనని యిందువలనను అందరికి తెలియబరుపగోరుచున్నాము.' అ. ప్రె.

కీయ సంబంధాలమాట ప్రస్తావనలో కి ఉన్నది. అయితే ఫలానచోట ఉన్నామని చెప్పే స్థితిలో లేరు. ప్రయివేటుకంపెనీలు వలసకార్యాలయంలో అగ్రిమెంటు చేశారా. లేవా మున్నను విషయాల్లో ప్రభుత్వం ప్రకటన ఇప్పుడు చెయ్యటం మంచిదా తర్వాత చెయ్యటం మంచిదా అని ఆలోచిస్తున్నాం.

(నాయిటరు)

జపానుతో రష్యా యుద్ధం
ఎకనమిస్టు కెంక

లండను, మే 14: ఎకనమిస్టు ఇల్లా వ్రాస్తోంది. ఐరోపా సంగ్రామ సమాప్తితో రష్యాకు సైనికరంగంలోనూ, రాజకీయరంగంలోనూ తెర్పు చిక్కటంతో దూరప్రాచ్యరంగంలోకి రావచ్చు. రష్యా-జపాను తటస్థ ఒడంబడిక రద్దు దీనిని ప్రథమ సూచనగా వ్యక్తం. ఇక రష్యా జపానుపై యుద్ధం ప్రకటించటమా? చెప్పలేం. కాని యుద్ధంలో జోక్యం కలిగించుకోక రష్యా యుద్ధంలో దిగకుండా యినే అన్ని విధాల కేంద్రకలవే మరట్టు ముట్టుబడిన జపానుకు శరణు అనక తప్పదు. ఎవడు కర్తవ్య యుద్ధాంతం తర్వాత మన దేశ ప్రయోజనాలు కాపాడుకోటానికి అవకాశం ఉండవచ్చు. అయితే వచ్చిన చిక్కు ఏమంటే రష్యా మాత్రం దూరప్రాచ్యవిధానం సంపాదించిన దాని. (రాయిటర్)

ధర్మకర్తృత్వసమస్యసందర్భంలో బ్రిటన్ అమెరికాలకు రాజీ
ఆశ్రితరాజ్యాలకు నిర్నిబంధ స్వేచ్ఛ ఉండాలని వాదించడానికి రష్యాపూనిక

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 16: ప్రాంతీయ ఏర్పాట్ల విషయం, కీలక ప్రదేశాలపై ధర్మకర్తృత్వం విషయం — ఈ రెండూ మిత్రరాజ్యాల సమావేశంలో చాలా గడ్డుసమస్యలుగా పరిణమించినవి. ఇవ్వాళ ఈ రెండింటి విషయంలోనూ కూడా ఒక సమాధానం కుదిరే సూచనలు కలిపిస్తున్నవి. ఎన్నో రోజులుగా జరుగుతున్న సమావేశాల ఫలితంగా ఒక రాజీ కుదిరింది. అని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

ఈ రాజీవల్ల అమెరికా అంతరంగిక విధానం అంతర్జాతీయ వ్యవస్థ విధానంతో జోడింపబడుతుంది. ఈ ప్రతిపాదనను దక్షిణ అమెరికా ప్రతినిధులూ, అరబ్ రాజ్య పంచక ప్రతినిధులూ విడివిడిగా సమావేశమై పరిశీలిస్తారు.

మిత్రరాజ్యాల ప్రణాళికలో చేర్చబడే విధానాల ముసాయిదాను ప్రాంతీయ ఏర్పాట్ల సంఘంవారు వచ్చేవారంలో సమావేశమైనప్పుడు పరిశీలిస్తారు.

తమ అర్ధగోళంలో తటస్థించే తగాదాలను తీర్చుకోవడంలో పూర్తిస్వాతంత్ర్యం ఉండాలని దక్షిణ అమెరికా వారు కోరారు. ఈ రాజీవల్ల వారికోరిక నెరవేరలేదు.

సర్వాధికార సంపన్నమైన వ్యవస్థను స్థాపించాలి

శాంతిని కాపాడేందుకు సమర్థమైన ప్రపంచవ్యవస్థను స్థాపించవలసే ఈ సమావేశం లక్ష్యమనీ, ఆ వ్యవస్థ సర్వాధికార సంపన్నమై ఉండాలనీ స్టెటేనియస్ పత్రికలవారితో గోష్ఠిసలుపుతూ అన్నాడు.

ధర్మకర్తృత్వం విషయంలో బ్రిటన్ అమెరికాలకు రాజీ

ధర్మకర్తృత్వం విషయంలో బ్రిటన్ అమెరికా ఒక రాజీకొచ్చాయి. దీనికి సంబంధించిన ముసాయిదాను తయారుచేయవలసిందని హారోల్డ్ స్టాసెన్‌ను నియోగించారు. అధీన ప్రాంతాలను పునర్విభజించాలనీ, ఏ ప్రాంతాలు ఎవరి అధీనంలో ఉండాలో నిర్ణయించేందుకు తమకుకూడా భాగం ఉండాలనీ చైనా వారు కోరారు. బహుశా ఇది జరుగవచ్చునని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

బ్రిటన్ అమెరికాల ప్రతిపాదనకు ఆమోదం పొందలేకపోయేటట్లయితే ధర్మకర్తృత్వ సమస్యను గురించిన చర్చ అగ్రరాజ్య పంచకానికి వదిలివేయబడుతుంది.

అంతర్జాతీయ హక్కుల చట్టాన్ని మిత్రరాజ్యాల ప్రణాళికలో చేర్చవచ్చు

జనస్వాతంత్ర్యాలపై ఆధారపడిన అంతర్జాతీయ హక్కులచట్టాన్ని మిత్రరాజ్యాల ప్రణాళికలో చేర్చడం తనకు ఆమోదమేనని స్టెటేనియస్ అన్నాడు. ఐతే ప్రపంచ వ్యవస్థ ఏర్పడిన తర్వాత ముందుగా మొదట జరుగవలసిన పనులలో ఈ పత్రం ముసాయిదా తయారుకావడం ఒకటై ఉండాలని అనేదున్నాడు.

'ఆశ్రితదేశాల ప్రజలకు నిర్నిబంధ స్వేచ్ఛ ఉండాలి'

'ధర్మకర్తృత్వం సమస్య నానాటికీ క్లిష్టంగా పరిణమించింది. ఆశ్రితరాజ్యాల స్వయం నిర్ణయాధికారం విషయం ఈ సమస్యలోనే ఇమిడి ఉంది. ఈ సమస్యను ఈ సమావేశంలో పరిష్కరించవలసిఉంది. ఈ సందర్భంలో సోవియట్ రష్యా ఆశ్రిత దేశాల ప్రజలకు నిర్నిబంధస్వేచ్ఛ ఉండాలి అని గట్టిపట్టుపట్ల చూపుతోంది.

'ఈ విషయంలో బ్రిటన్, రష్యా దేశాల దృక్పథాలలోగల అంతరాన్ని సాధ్యమైనంతవరకూ తగ్గించడానికి అమెరికన్లు సతమౌ పడుతున్నారు. బ్రిటన్ కొన్ని మార్పులకు అంగీకరించవచ్చు నేమో. కాని కొత్త సమస్యలు తలెత్తుతాయి. ధర్మకర్తృత్వం సంఘ సభ్యత్వం విషయంలోకూడా రష్యా దృక్పథం భిన్నంగానే ఉంది. సంఘంలో ఆశ్రిత రాజ్యాలవారికే ప్రాతినిధ్యం అధికంగా ఉండాలి కాని, ధర్మకర్తృత్వ రాజ్యాలకు కాదని రష్యావాదం. చైనాకూడా బ్రిటన్, ఫ్రాన్సులకంటే ఈ భిన్నదృక్పథంతో ఉన్నట్లు కనపడుతుంది. కాని నవరంబూ, ఓటింగుకు వచ్చేసరికి ఈ విలీనంతోనే ఉండవచ్చు.'

'ఏమైనా రష్యామాత్రం ఆశ్రితదేశాల ప్రజలకు నిర్నిబంధహక్కు ఉండాలని కొరికగా కనబడుతోంది.' అని 'హెరాల్డ్ ట్రిబ్యూన్' వ్యాఖ్యాత వివేకుడు అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ వ్రాశారు.

బ్రిటన్ అమెరికాల రాజీకి బ్రిటిషు ప్రభుత్వ ఆమోదం

ధర్మకర్తృత్వం విషయంలో బ్రిటన్ అమెరికాల ప్రతినిధులకు కుదిరిన రాజీకి బ్రిటిషు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

అన్ని దేశాలకూ ముడిపదార్థాలతోబాటు యంత్రపరికరాలు కూడా లభ్యమవాలి

ప్రపంచ వ్యవస్థను బాధ్యతగా ఏర్పరచేదా, ప్రాధాన్యం ఉంటుందో ఆర్థిక, సాంఘిక అభివృద్ధి విషయంలో కూడా అట్టి ప్రాధాన్యం ఉంటుందని సర్ రామస్వామి మొదలియారు ఫ్రిస్కో అంతర్జాతీయ కేంద్రంలో ప్రసంగిస్తూ అన్నాడు.

భారతదేశంలాంటి అభివృద్ధి చెందని దేశాల విషయమై మాటాడుతూ సర్ రామస్వామి ఇట్లా అన్నాడు: ముడిపదార్థాలు అన్ని దేశాలకూ అందుబాటులో ఉండాలని అట్లాంటిక్ చార్టరులో అన్నారు. అదేవిధంగా యంత్రపరికరాలు కూడా అందడం అవసరం అని నా ఉద్దేశం. భారతదేశంలాంటి వ్యవసాయక దేశాలలో పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే ఇది చాలా ముఖ్యం.

ప్రపంచంలో అభివృద్ధి చెందని దేశాలన్నిటిలోనూ జీవన ప్రమాణం వృద్ధి చెందాలి. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలోని ఏదేశానితోనూ పోలికకు నిలవలేదు. భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధేకాక, వ్యవసాయాభివృద్ధి కూడా జరగాలి. తర్వాత విదేశవ్యాపారం అభివృద్ధి చెందాలి. అప్పుడు జీవన ప్రమాణం వృద్ధి పొందుతుంది.

ఈడెన్ లండన్ ప్రయాణం

వాషింగ్టన్, మే 16: బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథొనీ ఈడెన్ ఇవ్వాళ లండన్ బయల్దేరి వెళ్ళారు.

ట్రూమన్ బాజ్‌పాయ్ సమావేశం

అమెరికాలో భారతదేశ ఏజెంట్ జనరల్‌గా ఉంటున్న సర్ గిరిజ ఎస్. బాజ్‌పాయ్ ఇవ్వాళ ట్రూమన్‌తో 20 నిమిషాలసేపు గడిపాడు. 'అధ్యక్షుని దర్శనం చేసుకొని పోవాలని మాత్రమే వచ్చాను' అని బాజ్‌పాయ్ అన్నాడు. కాని బాజ్‌పాయ్ ట్రూమన్ సమావేశమైనప్పుడు తాత్కాలిక రాజ్యాంగ కార్యదర్శి జోసెఫ్ గ్రూ కూడా అక్కడే ఉన్నాడు. సమావేశానంతరం గ్రూ; బాజ్‌పాయ్ ఇద్దరు కలిసి ప్రక్క ద్వారంద్వారా బయటికి వచ్చారు. ఏదో విశేషం ఉండకపోదని అనుకొంటున్నారు.

స్వపరిపాలనా సామర్థ్యం సంపాదించా లంటే అర్థం?
స్టెటేనియస్‌కు విజయలక్ష్మి పండిట్ సవాల్

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 16: 'స్వప్రజలైనా సరే స్వాతంత్ర్య బాధ్యతలు వహించడానికి హక్కులు అనుభవించడానికి సమర్థత సంపాదించి తమ యిష్ట ప్రకారం పరిపాలనను సాగించుకోవాలని కోరినప్పుడు అమెరికావారిచ్చిన వాగ్దానం' అని స్టెటేనియస్ నిన్న అంతర్జాతీయ హక్కుల చట్టం విషయంలో ప్రస్తావించిన మాటలను పురస్కరించుకొని ఇందువల్ల అమెరికా కార్యదర్శి, సామ్రాజ్య ప్రభుత్వం ప్రజలను దాస్యంలో ఉంచడానికి అవకాశం, కీలూ కలిగిస్తున్నారేమని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విమర్శించింది.

ఈ సమర్థత సంపాదించుకోవడానికి అర్థమేమిటనీ, సమర్థత ఉన్నట్లు నిర్ణయించేది ఎవరనీ ఆమె ప్రశ్నించింది.

భారత ప్రజలకు స్వాతంత్ర్యాన్ని నిరాకరించడానికి బ్రిటిషువారు ఈమాటనే సాకుగా తీసుకొంటున్నారని, బ్రిటిష ప్రభుత్వ పాలకులలో పాలితులు ఎన్నటికీ స్వపరిపాలనా సామర్థ్యాన్ని సంపాదించలేరని చర్చిల్ వద్దగా తెలుసున్న దాన్ని ఉంచుకోవడానికి నిశ్చయించుకొన్నట్లు స్పష్టంగా ప్రకటించాడంటారని ఆమె అన్నారు.

స్టెటేనియస్ శాంతి స్వేచ్ఛాయుత ప్రపంచాన్ని స్థాపించాలనే ఇతని ప్రజలకే సదా దీక్షతో, నిజాయితీతో ఆలోచించుకోవడం మంచిదని ఆమె అన్నారు.

డీవెలరా జవాబు
(1-వ పేజీ తరువాయి)

ఒట్టి తాను ఆవశ్యక సమర్థించుకో వలసి వాళ్ళా అని కూడా ఆయన చెప్పినారు. ఈ సిద్ధాంతాన్నే అంగీకరిస్తే బ్రిటిషు అవసరానికి యావన్మైత్రికస్మృతి అవుతుందనీ, ఈ అవసరాలు ఏర్పడినప్పుడు ఇతరులహక్కులు లెక్కలోకి రావని ఉద్దేశం కావలెనని చర్చిలు ఎలా సమర్థించలేడా అని నాకు ఆశ్చర్యం వేస్తున్నది.

"ఇతర పెద్దరాజ్యాలు ఇలాంటి స్మృతినే, తమకు సంబంధించినంతవరకు, నమ్మి ఆ ప్రకారమే ప్రవర్తించినమాట వాస్తవమే. ఏకాకనే మన కేవలం పరంపర ప్రారంభించినది. మొదటి యుద్ధం, రెండవ యుద్ధం... మరో మూడో యుద్ధం జరిగి తీరుతుంది.

"వరవిజయములలో చర్చిల్ వాదనను అంగీకరించినచో, అలాంటి "సమర్థనీయమైన పనులు" మరో ప్రాంతంలో దురాక్రమణకూ చెప్పవచ్చును. ఇందువల్ల పెద్దరాజ్యాల పక్కనున్న చిన్న రాజ్యాలు తాము తీయుకుంగా తమ ఇష్టప్రకారం కాలయాపనచేయడానికి అనుమతి ఇవ్వబడదని అనుకోవాల్సి ఉంది.

చర్చిల్‌కు అభినందన

"శాంతి కలవరముచుకొని దౌర్జన్య చర్యల విరమించుకున్నందుకు చర్చిల్‌కు అభినందనలు! ఆస్థానంలో మరొకరు మరోవిధంగా ప్రవర్తించి ఉంటారనడానికి నాకు ఎలాంటి సందేహమూ లేదు.

బలవంతుల ప్రవర్తన

"బలవంతులు బలహీనులయెడ న్యాయంగా ప్రవర్తించడం కష్టమనబడే కాని న్యాయ ప్రవర్తన చెప్పుదురా ఉచిత బహుమతులు ఉంచినే ఉంటవి. బ్రిటిష్ ప్రధాని తన ఈ ప్రసంగాలకు లోబడక హావుట వల్ల అసలే రక్తసిక్తమైన బ్రిటన్ ఐర్లండ్ సంబంధాల చరిత్రకు మరో అధ్యాయాన్ని చేర్చక పోవడమేగాక, అంతర్జాతీయ నైతిక సూత్రముల అభివృద్ధి మార్గమున మొదటి అడుగువేసినారు. అలాంటి నైతికసూత్రము శాంతికి పటిష్టమైన గట్టిపునాది కూడా.

"ఫ్రాన్స్ పతనమై అమెరికా యుద్ధంలోకి దిగకముందు రణరంగంలో బ్రిటన్ ఏకాంతంగా ఉండనని చర్చిల్ గర్విస్తున్నారు. కాని ఒక చిన్న దేశం ఒకసంవత్సరం కాదు, రెండుసంవత్సరాలుగాదు, కొన్ని వందల సంవత్సరాలు ఏకాకిగా దురాక్రమణ నెదుర్కొని, కొలకాలను, చిత్రవధలను, దారుణహత్యలను భరించి, పిటివల్ల పోరాటంలో తాత్కాలిక మాంద్యంవచ్చినా, తిరిగి మేల్కొని పోరాటాన్ని సాగించిందని స్మరించటానికి చర్చిల్ హృదయంలో ఆ మాత్రం విశాలభావం లేదా? ఎన్నటికీ పరాజయాన్ని అంగీకరించని తన ఆత్మను పరాధీనం చేయని చిన్న దేశం!

ఎవరి గర్వం వారికే

"ఆనేక కష్టాల నెదుర్కొని స్వరక్షణను చేసుకొన్న తన బ్రిటన్‌ను గూర్చి చర్చిల్ న్యాయంగానే గర్వపడుతూ ఉన్నాడు. కాని ఈ చిన్నదీవిలో శతాబ్దాలుగా తమ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకున్న ప్రజల వారి మేమింకా ఎక్కువగా గర్విస్తున్నాము.

"మాకాలంలో మేము మానవులనుచేసే బాధ్యతలను నిర్వహించి ఆ స్వాతంత్ర్య రక్షణకు దోహదం చేసినాము. గతించిన మాసంతరివారికి అలా స్వాతంత్ర్య రక్షణ చేస్తామని హామీ ఇచ్చివున్నాము. వారుకూడా అలాగేచేసి ఈ పవిత్ర సాంప్రదాయాన్ని మాకిచ్చినారు. మా తరువాత వారికి దాన్ని మేము అక్కలితంగా అలాగే అందజేస్తాము.

"స్వదేశానికి కట్టుబడి స్వతంత్రంగా చర్చిల్ ప్రస్తావించిన ఆశతప్పు చేరొకటి కనుపించలేదు. వారన్నట్లు కాలాన్ని కనిపెట్టుకొని అలా వుంటే ఆయన అన్నట్లు 'ఆ నిరంకుశ ప్రభువు మహాపరాధం చేస్తాడు. అందువల్ల సంఘర్షణ పరిస్థితి తొందరగా పోగలదు.'

సుఖాంతం

"చిన్నప్పుడు అలాంటి పరిణామం కొరకే, వేరుమార్గం గానక, ప్రార్థించినాను అని ఒప్పుకుంటాను. కాని మన ఆంగ్ల మిత్రులు సుదినమునూ ఆ మార్గాన సాధ్యంకాదని మన స్ఫూర్తిగా నమ్ముచున్నాను.

"కాలం గడచిన తరువాత సుప్రసిద్ధమైన లంకం, ఉభయులకూ మానవకోటికి కూడా, గోచరమైంది. అందుకు చాలా కాలంగా కృషి చేస్తూ వున్నాను. ఇలాంటి నిన్నటిదైన సూక్ష్మమైన పరిణామానికి చర్చిల్ తోడ్పడటు లేదు. ఈ దేశం అవిభాజ్యం చేయని ప్రజల ఆశిపాలని ప్రస్తుత క్లిష్టస్థితితో మనదేశాన్ని అన్యాయంగా విభజించినందున, ఆ వ్యవస్థ నలాగే వుంచేందుకు ఒకపాకుడు ఏకకేంద్ర శాంతియుత పరిష్కారానికి సుఖాంతానికిమార్గంకాదు.

4 వ పేజీ చూడుడు

జర్మనీ పరిపాలన

1 వ పేజీ తరువాయి

పాలింపబోవాలన్నదే మా ఉద్దేశ్యం. జర్మనీని పరిపాలించే బాధ్యతను వహించాలనే ఉద్దేశ్యం మాకేమీ లేదు." అని చర్చిల్ స్పష్టం చేసినారు.

సైనికప్రభుత్వ స్థాపన

అమెరికన్లు జర్మనీలో [illegible] స్వచ్ఛమైన మిలిటరీ ప్రభుత్వాన్ని జర్మనీలో ఏర్పాటుచేస్తారని, యుద్ధనేరస్థులను శిక్షించడమే లేదు [illegible] పని అని [illegible] తెలియజేసినారు. జర్మన్లు ఆందోళన చెందుతున్నారని [illegible] ఆహార పదార్థాలను పంపడని చెప్పినారు.

యుద్ధనేరస్థులను ఏమి చేయాలి? [illegible] ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపత్తి, [illegible] జర్మన్ సైనికులను నిరాయుధుల చేయడం ఎలాగు? అనేవిషయాలను [illegible] మిత్రసేనానులలో [illegible] తెలుస్తూవున్నది.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, రష్యా సేనలు జర్మనీ భాగాలను ఆక్రమించుటలో [illegible] ప్రస్తుత పరిస్థితులు [illegible] మార్పుచెందినది.

[illegible] ఫీల్డుమార్షల్ అలెగ్జాండర్ [illegible] ఇటలీలలో [illegible] ప్రతినిధిగా ఫీల్డుమార్షల్ [illegible] నియమించవచ్చు. మిత్రసేనానులను [illegible] 20, 30 [illegible] సైనికులు [illegible] చర్చిల్ సేనానిత్రయంతో చర్చిస్తున్నాడు.

[illegible]

డెన్మార్కు ప్రభుత్వం

[illegible]

పరోయుద్ధానికసన్నాహాలు

[illegible]

యుద్ధ నేరస్థులు

1 వ పేజి తరువాయి

ప్రధాని చర్చిల్ [illegible] గ్రహించారు.

"[illegible] అయితే ఈ ప్రపంచంలో [illegible] మరో ప్రపంచం [illegible] బయటపడవచ్చు. [illegible] పర్యాలోచనుకుంటారు." [illegible] "మరో ప్రపంచంలో అయితే బ్రిటిషుప్రభుత్వం [illegible]" అన్నారు. [illegible]

యుద్ధనేరస్థుల విచారణకుగాను [illegible] ప్రతినిధుల పేర్లను ప్రకటించమని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. [illegible] బ్రిటన్, రష్యాలు [illegible] అమెరికా ప్రభుత్వం [illegible] ఈ ప్రకటన తెలుపుతూ వుంది. [illegible] కార్యక్రమం త్వరగా ముగింపు [illegible] అమెరికా [illegible] జార్జి [illegible] ప్రకటించినాడు. [illegible] హెర్మన్ గోరింగ్ ప్రభృతులు అంతర్జాతీయ కోర్టుచే విచారింపబడతారు.

[illegible]

రష్యా పద్ధతి

[illegible]

జర్మనీ విభజన

[illegible]

అగ్నిప్రమాదం

[illegible]

మద్రాస్ అండ్ సదరన్ మరాటా రైల్వే

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే విూదవున్న రాజమండ్రి [illegible] పని చేయుటకు టెండర్లు కావలెను.

సం॥నకు సుమారు 70,000 [illegible] నిర్వహింపవలెను.

మెడ్డు.	యిన్‌చార్జిలో వున్న ఆఫీసరు.	కంట్రాక్టు కాలపరిమితి.
రాజమండ్రి.	డిస్ట్రిక్టు ట్రాన్సుపోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, బెజవాడ.	8—5—1945 నుండి 31—3—1946 వరకు

[illegible]

ఫారములు ఆఫీసర్-యిన్‌చార్జివద్ద [illegible] రు 3/-లు [illegible] వచ్చును. ఈ సొమ్ము వాపసు యివ్వబడదు.

టెండర్లు 31-5-1945 పగలు 12 గంటలకు [illegible] పంపవలెను.

Madras, 16-5-1945. — **E. L. ROBERTS,** Chief Operating Superintendent

ట్రీస్టీ ప్రాంతంలో మిత్రయుద్ధనావలు

యుగోస్లావియాలో జర్మన్‌సేనల లొంగుబాటు

లండన్, మే 16: ట్రీస్టీ రేవుప్రాంతంలోని సముద్రంలో మందుగనులు విశేషంగా నాటబడియుండుటచేత, ఆ మందుగనులను నీటిలోనుంచి తొలగించి ఆరేవును ఉపయోగార్హముగా చేయుటకై మిత్రమండలి యుద్ధనావలు తమ నిర్మూలన కార్యమును ప్రారంభించినవని ఇటలీలోని మిత్రమండలి కార్యాలయాధికారులు ప్రకటించారు.

ట్రీస్టీ రేవు విషయములో మిత్రరాజ్యములకు సంభవించిన తగాదాల సందర్భములో యీ యుద్ధ నౌకాదళము ఆ ప్రాంతంలో ఉన్నదనే వదంతిని పుట్టిస్తూ ఇటాలియను వార్తా పత్రికలు పెద్ద శీర్షికలతో ప్రకటించుటవల్ల బెదురుపుట్టించే అటువంటివార్తలను ఖండించుటకై ఇటలీలోని మిత్రమండలి కార్యాలయమువారు వైరీతిగా ప్రకటించిరి.

జర్మను సేనల లొంగుబాటు

యుగోస్లావియాలో చిట్టచివరకు మిగిలిన జర్మను సేనలు శరణు వేడి లొంగిపోయినవని మార్షల్ టిటో ఒక ప్రకటన చేసెనని నేడు యుగోస్లావియా రేడియో ప్రకటించెను. 30 వేలమంది జర్మనులు ఖైదీలుగా పట్టుకోబడిరి. వారిలో ప్రముఖులైన యుద్ధాపరాధులుకూడా చాలామంది ఉన్నారు.

6 వేలమంది జర్మనీ ఆఫీసర్లు సోల్జరులు ఈ పోరాటంలో హతులైనారు. 8 వేలమంది గాయపడ్డారు.

అమెరికా వైఖరి

వాషింగ్టను, మే 18:

ట్రీస్టీ రేవుపట్టణ ఆక్రమణ తగాదానుగూర్చి అమెరికా విదేశాంగ కార్యదర్శియగు జోసెఫ్ గ్రూగారు యీ క్రింది విషయములను వెల్లడించిరి.

ఇటలీ యీశాన్యభాగంలో వెనీజియా గియూలియా వద్ద బ్రిటిష్ అమెరికను మిలిటరీ ప్రభుత్వమును ఏర్పాటుచేయుటకు యుగోస్లావియా ప్రధానియగు మార్షల్ టిటో గత ఫిబ్రవరిమాసంలో అంగీకరించెను.

ఏ ప్రాంతం ఎవరికి చెందవలెననే విషయమై పొంగిపోంగంగా, ఆ యీ ప్రాంతానికి ప్రసక్తిగల వివిధ రాజ్యాలవారు పరస్పరం సంప్రతించి సమస్యను నిర్ధారణ కావలసియున్నది. అటువంటి తగాదా ప్రాంతాలవద్ద జరిగే వరకు సంఘర్షణలు ఏమిన్నీ కాకుండా మిత్రమండలి మిలిటరీ ప్రభుత్వం తాత్కాలికంగా ఆ ప్రాంతంలో ప్రతిష్ఠించుట యుక్తమని కొన్నిమాసాల క్రిందటనే నిశ్చయింపబడెను. వెనీజియా గియూలియా ప్రాంతం అమెరికను బ్రిటిష్ సేనలకు సాధారమైన యుద్ధరంగం అక్కడ ఉంచబడిన అమెరికను ఒత్తిడి మూలంగానే ట్రీస్టీ రేవు పట్టణంలోని జర్మనుసేన విధిగా లొంగిపోవలసి వచ్చెను. అయినప్పటికీ ఆస్ట్రియా మధ్యప్రాంతాలకు మిత్రసేనలకు సామగ్రులను పంపుటకు తగిన వసతి మార్గములు ఉండవలెను గనుక తాత్కాలికంగా అయినప్పటికీ, యీ తగాదా ప్రాంతం అందుకు ఉపయోగపడవలెను. అందువల్ల ఇటలీలోని యీ ప్రాంతంలో మిత్రమండలి మిలిటరీ అధికారం వహించియుండవలసిన అగత్యమేర్పడుచున్నది. ఈ విషయములన్నింటికిని మార్షల్ టిటోగారు గత ఫిబ్రవరి మాసంలో అంగీకరించి యుండిరి. అయినప్పటికీ తాము యీ ప్రాంతాన్ని జయించినామనే కారణంచేత ట్రీస్టీలో క్షేమపరిపాలనాధికారమును ప్రతిష్ఠిస్తామని మార్షల్ టిటోగారు పట్టువల వహించారు. కాని, యీ ప్రాంతంలోని జర్మను సేనలను లొంగిపోబడునట్లుగా చేసినది ఫీల్డుమార్షల్ అలెగ్జాండరుగారి సేనలై యున్నవి. యుగోస్లావియా రేడియో వార్తలనుబట్టి చూస్తే ట్రీస్టీలో యుగోస్లావియా ప్రభుత్వమును మార్షల్ టిటో ఏర్పాటు చేస్తున్నారని తెలియుచున్నది.

యుగోస్లావియా ప్రభుత్వం తమంతతామే పెద్దరికం వహించి ట్రీస్టీ రేవును ఆక్రమించుట అక్రమం అట్టివిజరుగకుండా నిష్పాక్షికమైన మిత్రమండలి సైనిక ప్రభుత్వము వెనీజియా గియూలియాలో ఏర్పాటు చేయబడియున్నది. అంతర్జాతీయ వివాదములను సంప్రతింపులవల్ల పరిష్కారం చేసుకోవాలి గాని ఎవరికి యిష్టమైనట్లు వారు స్వతంత్రించి వ్యవహరించుట పట్టికాదు.

యుద్ధానంతర సంధిపత్రములో నిర్ణయములు జరుగునప్పుడు ట్రీస్టీ రేవు ఎవరికి చెందవలెనో నిర్ణయింపబడును.

అంతవరకు ఎవరున్నూ యీ విషయమై పూనుకొని దండెత్తి ఆక్రమించరాదు.

మదరాసు ధరలు

మదరాసు, మే 17:

వేరుసెనగ: (531 పౌ॥ బ॥ 1-కి ఎక్సు పోర్టు గిడ్డంగుల) క్రొత్తరకం మెషిన్‌పప్పు ఏదో ఆఫీసువెల 58-4-0 60-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గల) 1-కి ఎక్సుర్రం 140-0-0 ఎక్సువెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు 140-0-0 142 0-0 ఆంధ్రాముదనూనె 38 పౌనుగల డబ్బా 1-కి స్థాపితులకు బడి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0; అండోరకం కొబ్బరిచేరి 95-0-0 105-0-0; ఆముదము (మిల్ డెలివరి) ఎక్సువెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 190-0-0. చక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు: వెండి; నేటి మధ్యాహ్నం 1 గంటవరకు 1-కి (చిల్లరపు) 50-4-0 పెట్టె బంగారు తులం 75-10-0. సీమవెండి తులము 100-కి (తెడి) 131-8-0 తులం వెండి 1 కి 1-5-6

లండన్ వెండి మార్కెటు

లండన్, మే 16:

వెండి వ్యాపారం మందంగా నుండుటా అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25⅛	25⅛
వాయిదా	25⅛	25⅛

బంగారు

మున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి హాజరు షి. 8-8-0 షి. 8-8-0.

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, మే 16:

వేరుసెనగలు కొరొమాండల్ వస్తు — ఇండియా తూర్పుకోస్తా నవకు టన్ను 1 కి నామకం

	నిన్నటి ధర	నేటి ధర
	షి. 30-15-0	షి. 30-15-0

ఏదో పశ్చిమకోస్తా నవకు టన్ను 1 కి నామకం

	షి. 30-15-0	షి. 30-15-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మే 16

న్యూయార్కు దూది; మే Deleted జూలై 22.81 / 22.81 అక్టోబరు 22.24 / 22.25 డిసెంబరు 22.13 / 22.13 జనవరి 22.10 / 22.10 మార్చి 22.02 / 22.02 మే 21.92 / 21.92 జూలై 21.67/21.67 అక్టోబరు — —

మిడ్లింగ్ హాజరు	23.26
జూలై (గరిష్ఠధర)	22.81
(కనిష్ఠధర)	22.75

జూలై వాయిదా ధరలు

కిటపారంభం తెం	22 77
నిన్న ..	22 70
నేటి ముగింపు తెం	22.81
నిన్న ..	22.77

మదరాసు రేడియో

మే 19 శనివారం

(వి. యం. యం. 211 మీ.) ఉ॥ 8-30 సా॥ 7-15 టి. పెరుమాళ్‌నాయుడు (క్లారియనెట్). మ॥ 2-10; సా॥ 5-30 టి. యస్. వాసుదేవన్. మ॥ 2-30 కే. వేదం. మ॥ 3-0 రికార్డులు. రా॥ 8-0 శివలూరు మీనాక్షిసుందరంపిళ్లై. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 6-50 గీతాళి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యం. వి. కృష్ణమూర్తిఅయ్యర్ (విధేలు) సా॥ 6-0 ఏ. వినాయక మొదల్యారు. రా॥ 8-0 మదరాసులో వలె. 10-0 రికార్డులు.

మార్షలు టిటోకు బ్రిటిషు అమెరికను ఉత్తరువులు

ట్రీస్టీ నుంచి మార్షలు టిటో తొలగిపోవలసినదిగా బ్రిటిషు అమెరికా ప్రభుత్వములు జరూరు ఉత్తరువులను జారీచేసినవి. ఈ ఉత్తరువులు రష్యా ప్రభుత్వానికి కూడా అందచేయబడెను.

టిటోకు పంపబడిన ఉత్తరువు సవాలు సంటిది కాదు. వెంటనే అచటి నుండి తొలగిపోవలెనని కోరుతూ లేఖ అందచేయబడెను:

యుగోస్లావియా ప్రభుత్వము ఏ ప్రాంతంలో మిలిటరీ అధికారం నెలాయించవలెనో అలెగ్జాండరుసేనాని మిలిటరీ అధికార ప్రాంతం ఎంతవరకో మూజువాణీగా పరస్పరం అంగీకరింపబడెను.

ట్రీస్టీని మార్షలు ట్రీస్టీ తన యిష్టానుసారం ఆక్రమించుకొనే యెడలను, ఆక్రమించుకొన నిచ్చేయెడలను ఇతరరాజ్యాలవారుకూడా ఎవరికోరిన ప్రాంతములను వారు సాధ్యమైతే ఆక్రమిస్తారు.

ఏప్రెలు 30 తేదీని అలెగ్జాండరు సేనానియొక్క బ్రిటిషు అమెరికనుసేనలు వచ్చి ఆక్రమించుటకు 4 రోజులు పూర్వమే ట్రీస్టీని జర్మనుల వశమునుంచి తాస్తే విమోచింపజేసితినని మార్షలు టిటో వాదించుచున్నాడు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, G T, Madras

సహోపట్నం అమెరికన్ల వశమైనది

ఓటమి తప్పకోటానికి జపానుసేనల తిరుగుదాడి

లండన్, మే 16: టోకియోకు 400 మైళ్లదూరంలోగల ఒకినావాదీవి ముఖ్యపట్నమగు సహోపట్నం అమెరికనులు పట్టుకున్నారని మార్షలుగారు ప్రతినిధి ఒక ప్రకటనలో ప్రకటించెను. జపాను వశములో ఉన్న నైరుతీ పాశరిలో ముఖ్యభాగమున గల యీ ఒకినావాదీవిలో అమెరికన్ సేనలు ఏప్రిల్ 1 వ తేదీని దిగినవి.

ఒకినావాలో తమకు ఓటమిసంభవించనకుండా చేసుకోవాలని జపానువారు అతి దుస్సాహసముతో అత్యంత ఆవేశంతో విశేష సైన్యములతో అతిభీకరంగా తిరుగుదాడి సాగించారు. తత్ఫలితముగా మిత్రబలాలు సహోనగరంనుండి 200 గజాలు వెనుకకు తగ్గవలసివచ్చినను అదనపు సహాయంతో శత్రువుదాడిని ఆపగలిగినవి. తరువాత జపాను వారు నిరాశులై మిత్రబలాల సంఖ్య అతి ఎక్కువగానున్నందున జపాను బలాలు త్వరలో ప్రతిక్షణం సంభవించవచ్చునని టోకియో రేడియో జపానీయులకు ప్రచారం చేయసాగింది. ఈభీకరసమరంలో ఉభయపక్షాలకు విశేషనష్టాలు కలిగెను.

మిండానోలో శత్రుబలాల చీలిక

మిండానోలోని శత్రుబలాలు మూడుగా చీలిపోయి యున్నవని రాయిటరువిశేషకుడు తెలుపుతున్నాడు. అవి దావో చుట్టు ప్రాంతాలలోను ఉత్తరభాగంలో స్థిరముగా ఉన్నవి. టలావెరా, దావో నదులమధ్య భాగంలో పోరాటం అతి భీకరంగా సాగుతున్నది.

లూజాన్ దీవిలో ఇపో ఆనకట్ట ప్రదేశంలోని అమెరికనులు జరుపుచున్న కత్తెర వ్యూహం నిర్విఘ్నంగా సాగుతూ విశేష శత్రుబలాలను చుట్టుముట్టినది.

బోర్నియోలో సంకులసమరం

బోర్నియో యీశాన్యకోస్తా అవలగా తారకాన్ దీవియందు పవోసియన్ నూనెగనుల ప్రాంతంలో సంకులసమరం జరుగుతూ ఉంది. పర్వతం కందకాలలో బాగా పాతుకొని యుంచిన శత్రుసేనలు చాలా పట్టుదలతో ప్రతిఘటించి మిత్రబలాలకు కొంతనష్టం కలుగజేశాయి. జపానువారు ఒకమారు మాత్రమే తిరుగుదాడి జరిపారు. రాత్రిపూట అప్పుడప్పుడు బాంబులను దాడులు జరుపుటకు మాత్రమే తలపెట్టారు. (రాయిటర్)

సిరియా విజ్ఞప్తి

(1-వ పేజీ తరువాయి)

కొన్ని ఫ్రెంచి బలగాలు త్వరలో లెవాంటుచేరనున్నా యనీ, సెనెగలీస్ సేనలు కావనీ హాల్ అన్నాడు.

ఈ విషయమై సిరియా లెబనాన్ ప్రభుత్వాలు బ్రిటిషు ప్రభుత్వానికీ ఫ్రెంచి ప్రభుత్వానికీ తెలిపాయనీ, ఇప్పుడు బీరుట్‌లోని ఫ్రెంచి డెలిగేట్ జనరల్‌తో సంప్రతిస్తున్నా యనీ కూడా హాల్ అన్నాడు.

ప్రశ్న: ఈ బలగాలను బదిలీ చేయడం జరిగిందా? అయితే ఇంతే సంఖ్యగల సైన్యం దేశంనుంచి పంపబడిందా?

హాల్: ఆ సంగతి నాకు సరిగ్గా తెలియదు. కాని దేశంలోకి తీసుకుపోయిన దానికంటే కొంచెం తక్కువ సైన్యాన్ని దేశంనుంచి తీసుకుపోతూవని తెలియవచ్చింది.

డివెలరా జవాబు

2 వ పేజీ తరువాయి

కావాలని చర్చిల్ ఈరెండో మార్గాన్ని అనుసరించారని అనుకోను. కాని ఆయన కావాలనే అలా చేస్తే పోనీ అలాగే కానీ అంటుంకన్న వినయంగా మనం చేయగలిగింది ఏమీ లేదు.

మన బాధ్యత

"ఖండాలుగా విభాగించిన చిన్న దేశం గానే ప్రపంచంలో మన స్థానాన్ని నిర్వహించుటకు, స్వతంత్ర స్వాతంత్ర్య, శాంతి విధానాలకున్న సామర్థ్యం కొరకు కృషి చేస్తూనే వుంటాము.

ఈ యుద్ధంవల్ల ఘోరకష్టాలు, నష్టి ధ్వంసం, ప్రాణాలు వాటిల్లినవి. కాని దయాపాత్రులమైన మనకు ఇవన్నీ తప్పిపోయినవి. దుఃఖిస్తున్న లోకప్రజలు కొన్ని అయినా మాన్పటానికి చిన్న జాతికి చేతనైనంతలో మనం సాయపడి క్రైస్తవధర్మానుసారంగా భగవంతునికి ఈ రూపేణ కృతజ్ఞత తెల్పుకో ప్రయత్నిస్తాను."

హెచ్చరిక

నాచే రచింపబడిన తెనుగు తల్లి నాటకంలో మొన్నటివరకూ పాత్రలు ధరిస్తున్న (1) హేమాద్రి వెంకటపలపతిరావు (2) మద్దూరి గుర్నాధప్రసాదరావు (3) అనుముకల్లి రమగిరిరావుగార్లు ఏప్రదర్శనములోను నా తెనుగుతల్లి నాటకంలో ఏ పాత్రయూ, యీ ప్రకటన వెలువడిన తేదీలగాయతూ ధరించుటకు వీలు లేదు. కంట్రాక్టర్లూ, హాల్సు ఇచ్చేవారలూ, పై నుడివిరింపబడిన నుగ్గురిని యీ ప్రకటన వెలువడిన తేదీలగాయతూ నా తెనుగుతల్లి నాటకంలో వేయించరాదు. పైనా నిబంధనలను అతిక్రమించినవారు వేసే జరుగుబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు చేరాంలేరని అను
వేదాంతం
వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి,
బ్రాహ్మణవీధి బెజవాడ.

రాజపుత్ర సమాజము

ఆహ్వానము

ఈ సమాజముయొక్క సుప్పనర వార్షిక మహోత్సవ 23-5-45 తేదీని ఉదయం 9 గంటలకు రాజేశ్వరి నగరం తాలూకా పత్రేపురం (చిననింద్రకోలను) గ్రామములో శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తి రాజుగారి సదనమున వారి ఆతిథ్యమున రాజపాలీయను కాపరస్తులు శ్రీశ్రీశ్రీ ప్రాసనాట్టి ఉపమాకస్వామి రాజాగారి అధ్యక్షతను సమావేశమునకు నిశ్చయింపబడెను. శ్రీశ్రీశ్రీ యర్రమోట్ల నూర వెంకట్రాజు బి. ఏ. బి. యల్. గారు (రాజుపాలియం శాస్త్రుల్యులు) సభను ప్రారంభింతురు. సదరు సభలో కార్యనిర్వాహక వర్గసభ్యుల ఎన్నిక జరుగును. కాన కార్యనిర్వాహక వర్గసభ్యులును, సాధారణ సభ్యులును, తప్పక విచ్చేయ ప్రార్థితులు.

మంతెన రామచంద్రరాజు, కార్యదర్శి.
సాన్స్రపురం, 13-5-45.